05ATP05_05ATP05.qxd 05-08-2025 PM 10:29 Page 1



## ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన హజ్ కమిటీ డైరెక్టర్ రేష్మపర్వీన్

తాడిపత్రిటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త



ముఖ్యమంత్రిని కలిసిన హజ్ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ రేష్మపర్వీన్

అమరావతిలోని సెక్రటేరియట్‌లో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును రాష్ట్ర హజ్ కమిటీ డైరెక్టర్, తాడిపత్రి 27వవార్డు కౌన్సిలర్ రేష్మ పర్వీన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా ఆమె బోర్డు చైర్మన్ హసన్ బాషా, తోటి డైరెక్టర్లతో కలిసి ముఖ్యమంత్రిని ప్రత్యేకంగా కలిశారు. తనకు రాష్ట్ర హజ్ కమిటీలో డైరెక్టర్‌గా అవకాశం కల్పించినందుకు ఆమె ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. వచ్చే హజ్ 2026 యాత్రికులకు ప్రభుత్వం చేపట్టే సదుపాయాల గురించి వారితో చర్చించడం జరిగింది.

## అంగన్‌వాడిలో తల్లిపాల వారోత్సవాలు



పౌష్టికాహారం అందచేసిన దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణంలోని 13వవార్డు అంగన్‌వాడి-2 సెంటర్‌లో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం తల్లిపాల వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వార్డు కౌన్సిలర్ ఎం.రంగనాథ్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఇందులో భాగంగా బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యత గురించి, అలాగే ముర్రుపాల గురించి వివరించి పురిటి బిడ్డకు మొదటి గంటలోపు ముర్రుపాలు ఇవ్వడం వలన ఇమ్యూనిటీ శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు బిడ్డకు మొదటి టీకా లాగా పనిచేస్తుందని తెలియచేశారు. శ్రీమంతం వేడుకల్లో భాగంగా కౌన్సిలర్ రంగనాథరెడ్డి తల్లులకు చీరలు, పండ్లు, గాజులు, పూలు అందచేశారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్‌తో పాటు ఎఎన్ఎం, ఆశా వర్కర్లు, ఏడబ్లుటి పాల్గొన్నారు.

## సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థికసాయం



ఆర్థిక సాయం అందచేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఉద్యోగ ఉపాధ్యాయ సామాజిక సేవా సంస్థ తాడిపత్రి శాఖ ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లా వెలిగండ్ల మండలం కనకంపాడు గ్రామంలో పేదరికంతో కొట్టుమిట్టాడుతున్న పేద బ్రాహ్మణుడు బచ్చలి హిమనేష్ కృష్ణకుమార్‌కు హార్ట్ ప్లాంటేషన్ వైద్య సహాయం కొరకు సేవా సంస్థ నుండి 35 వేల రూపాయలను సేవా సంస్థ ప్రతినిధి వెంకటమోహన్ ద్వారా హిమనేష్ కుటుంబానికి మంగళవారం అందచేశారు. ఈ కార్యక్రమంలో సేవా సంస్థ కన్వీనర్ శ్రీహరి, వర్కింగ్ ప్రెసిడెంట్ నారబోయిన శంకర్, ఉపాధ్యక్షుడు కుమారస్వామి, చంద్రశేఖర్, నాగభూషణరావు, శ్రీనివాసులు, ట్రెజరర్ శ్రీరంగయ్య, సభ్యులు వెంకటమోహన్, వెంకటయ్య, పెద్దయ్య, ఉమామహేశ్వరి, మదన్‌మోహన్, తదితరులు పాల్గొన్నారు.

## పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తక్షణమే తగ్గించాలి



కార్యాలయం ముందు నిరసన తెలుపుతున్న సిపిఐ నాయకులు

యాడికి, ఆగస్టు 5 ప్రభాతవార్త

పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలను తక్షణమే తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఐ మండల కార్యదర్శి జూటూరు మహమ్మద్‌రఫీ. సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు వెంకటరాముడుయాదవ్ అధ్వర్యంలో మండల కేంద్రంలోని విద్యుత్ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో టిడిపి నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాది కాలంలో విద్యుత్ సర్దుబాటు చార్జీల పేరుతో 15,485 కోట్లు ప్రజలపై భారం మోపి సామాన్యుల నడ్డి విరిచిందన్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటుకు మోడీ ప్రభుత్వ విధానాలను తీసుకొస్తోందన్నారు. గతంలో చంద్రబాబునాయుడు ప్రతిపక్షంలో వున్నప్పుడు విద్యుత్ చార్జీల పెంపుదలను తీవ్రంగా వ్యతిరేకించారని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును అడ్డుకోవాలని, అవసరమైతే పగలగొట్టాలని సూచించారని, అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే విద్యుత్ ఛార్జీలు తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును రద్దు చేస్తామని, అక్రమంగా జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాలను రద్దు చేస్తామని హామీ ఇచ్చారని కానీ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటుపై ఏడాది కాలంలో 4 సార్లు విద్యుత్ చార్జీల భారాలను వినియోగదారులపై మోపారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెంచిన విద్యుత్ సర్దుబాటు ఛార్జీలు తగ్గించాలని, స్మార్ట్ మీటర్ల ఏర్పాటును ఉపసంహరించుకోవాలని అదానీతో జరిగిన సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి వడ్డె రాముడు, సిపిఎం మండల కార్యదర్శి బషిర్‌అహ్మద్, సిపిఐ సీనియర్ నాయకులు ఓబిరెడ్డి, గరిడి శివన్న, నబిరసూల్, పట్టణ కార్యదర్శి కుల్లాయిరెడ్డి, చేనేత మండల కార్యదర్శి బండారు రాఘవ, కేశవరాయునిపేట రామసుబ్బారెడ్డి, సిపిఎం మోహన్, సిపిఐ నాయకులు సుబ్బారావు, తదతరులు పాల్గొన్నారు.

## 9న సామూహిక సత్యనారాయణస్వామి వ్రతం

తాడిపత్రిటౌన్, ఆగస్టు 5 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీలక్ష్మీసత్యనారాయణస్వామి, శ్రీఉమాసహిత చంద్రమౌళీశ్వరస్వామి దేవస్థానంలో ఈ నెల 9వతేదీ శనివారం సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాన్ని ఆలయ ప్రధాన అర్చకులు రామకృష్ణశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించనున్నారు. శ్రావణపౌర్ణమిని పురస్కరించుకుని హాజరైన దంపతుల చేత అర్చకులు రామకృష్ణశర్మ సామూహిక శ్రీసత్యనారాయణస్వామి వ్రతాన్ని చేయించనున్నారు. వ్రతాన్ని చేసిన వారికి, చూసిన వారికి కష్టాలు తీరి, సకల సంపదలు కలుగడంతో పాటు వ్యాధులు నయమవుతాయని పురాణాలు చెబుతున్నాయి. శ్రీసత్యనారాయణస్వామి వ్రత విశిష్టత గురించి అర్చకులు పాల్గొన్న దంపతులకు కథల రూపంలో వివరించనున్నారు. ఇందులో భాగంగా ఉదయం శ్రీగణపతిపూజ, శ్రీలక్ష్మీసమేత సత్యనారాయణస్వామికి పంచామృతాభిషేకాలు, స్వామివారికి పంచ సూక్తములతో క్షీరాభిషేకం, అనంతరం స్వామివారికి తులసి దళాలతో సహస్రనామార్చన, శ్రీలక్ష్మీ అమ్మవారికి గులాబి పుష్పాలతో సహస్రనామార్చన, తదితర పూజా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అదేవిధంగా శ్రీసాయి భక్త బృందం మహిళలచే శ్రీలలిత సహస్రనామ పారాయణము నిర్వహించనున్నారు. హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేయనున్నారు.

## మొక్కజొన్న పంటపై రైతులకు శిక్షణ కార్యక్రమం

తనకల్లు, ఆగస్టు 5 ప్రభాతవార్త



రైతులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయాధికారులు

మొక్కజొన్న పంట సస్యరక్షణ చర్యలపై తనకల్లు మండల కేంద్రంలోని వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం రైతులకు ఏడిఏ సనవుల్లా, మండల వ్యవసాయాధికారి భారతిలు శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారులు మాట్లాడుతూ మొక్కజొన్న పంట సస్యరక్షణ చర్యలు, ఎరువుల యాజమాన్య పద్దతుల గురించి తెలియచేశారు. అలాగే మొక్కజొన్నలో కత్తెర పురుగు నివారణకు ఇమ్మామెక్టెన్బెంజాయిట్‌ను 2 గ్రాములను పిచికారి చేయాలని సూచించారు. అదే విధంగా వ్యవసాయ శాఖ పథకాలు అయిన అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ వంటి పథకాల గురించి రైతులకు తెలియచేశారు. పచ్చిరొట్ట ఎరువుల వలన ఉపయోగాలు, నానో యూరియా వాడకం గురించి తెలియచేశారు. ఈ కార్యక్రమంలో ఎంఎఒ భారతి, వ్యవసాయ శాఖ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ముర్రుపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం



తల్లుల సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ రాధిక

తలుపుల, ఆగస్టు 05, ప్రభాతవార్త

తల్లుల ముర్రుపాలతోనే బిడ్డకు సంపూర్ణ ఆరోగ్యం అని సిడిపిఓ రాధిక పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ప్రకాష్ నగర్ లో ని అంగన్వాడి కేంద్రానికి సిడిపిఓ రాధిక ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిపాలు వారోత్సవాలు ఆగస్టు ఒకట వ తేదీ నుంచి ఏడవ తేదీ వరకు నిర్వహిస్తున్నామన్నారు. పుట్టిన బిడ్డకు మురుపాలు ఎంతో ఆరోగ్యనిస్తాయని, ఆరు నెలలపాటు పిల్లలకు తల్లులు కచ్చితంగా తమ పాలను త్రాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్లు దీప, అలివేలమ్మ, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా ఓబులరెడ్డిపల్లిలోని అంగనవాడి కేంద్రం 1 నందు తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. అంగనవాడి కార్యకర్త రజియాతో పాటు సచివాలయ సిబ్బంది అగ్రికల్చర్ అసిస్టెంట్ హరిత, వెటర్నరీ అసిస్టెంట్ పవిత్ర, అసిస్టెంట్ షఫీ, వెలుగు సీసీ రామచంద్ర, పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## పాత సెల్‌ఫోన్‌తో ఇబ్బందులు పడుతున్నాం

ఓబుళదేవరచెరువు, ఆగస్టు 5, ప్రభాతవార్త



పాత మొబైల్ ఫోన్లను వాపసు చేస్తున్న అంగన్వాడీలు

సరిగా పనిచేయని పాత మొబైల్ ఫోన్లతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఇవి మాకువద్దంటూ పలువురు అంగన్‌వాడీ టీచర్లు మంగళవారం ఓడిసి ప్రాజెక్టు కార్యాలయంలో వాపసు చేశారు. మండలంలోని ఓడిసి, గౌనిపల్లి, గాజుగుంటపల్లి సెక్టార్లుకు చెందిన అంగన్‌వాడీ వర్కర్లు, ప్రాజెక్టు అధ్యక్షురాలు ఆశీర్వాదమ్మ సెక్టారు లీడర్లు జయమ్మ, శ్యామల, ఆదిలక్ష్మి, విమలమ్మ, సుజాత, లక్ష్మినారాయణమ్మ, వరలక్ష్మి, చంద్రకళ తదితరులు తమ సెల్‌ఫోన్‌లను ప్రాజెక్టు ఆఫీసులో అప్పగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఇటీవల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పలు యాప్‌లను రూపొందించి సమచారాన్ని అప్‌లోడ్ చేయాలని ఆదేశాలు జారీ చేశాయన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన సెల్ ఫోన్‌లు ప్రస్తుత యాప్‌లకు సపోర్ట్ చేయడం లేదని దీంతో చాలా ఇబ్బందులు పడుతున్నామన్నారు. 2జీ సామర్థ్యం గల పాత కాలం చెల్లించిన ఫోన్‌లతో తాము పనిచేయడం చాలా కష్టతరంగా మారిందని ప్రభుత్వం వెంటనే 5జీ సపోర్ట్ చేసే ట్యాబ్‌లు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ వాటికి కార్యాలయంలో అప్పగించారు. ఈ కార్యక్రమంలో టీచర్లు రమణమ్మ, భారతి, విజయలక్ష్మి, సుహాసిని, యశోద తదితరలు పాల్గొన్నారు.

## కడవకల్లులో పొలం పిలుస్తోంది




రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పుట్లూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండలంలోని కడవకల్లు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యల గురించి వ్యవసాయాధికారులు రైతులకు వివరించారు. అలాగే యాజమాన్య పద్దతులను తెలియచేశారు. రైతులు వ్యవసాయాధికారుల సూచనల మేరకు ఎరువులు వాడాలన్నారు. అదేవిధంగా సేంద్రీయ ఎరువులను వాడడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయాధికారులు రైతులకు సూచించారు. అలాగే వ్యవసాయశాఖలో అమలవుతున్న పథకాలు అన్నదాత సుఖీభవ, సిహెచ్‌సి డ్రోన్, కౌలు రైతు గుర్తింపు కార్డులు తదితర అంశాలు గురించి తెలియచేశారు. అదేవిధంగా పంట వేసిన ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని అధికారులు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కాత్యాయిని, ఆత్మా ఏటిఎం గౌతం, రైతు సేవా కేంద్రం సిబ్బంది శివ, నాగలింగేశ్వర్, రైతులు పాల్గొన్నారు.

## మండల పాత్రికేయుల నూతన కమిటీ అధ్యక్షునిగా వి.వి.రమణ.



నూతన అధ్యక్షునిగా ఎన్నికైన వి.వి.రమణను సన్మానిస్తున్న దృశ్యం

అమడగూరు, ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల పాత్రికేయుల నూతన కమిటీ అధ్యక్షునిగా వార్త రమణను ఎన్నుకున్నారు. మండల పరిధిలోని ఎంపిడిఓ కార్యాలయం ఆవరణలో ఈ ఎన్నిక జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ వార్త రమణ పాత్రికేయ వృత్తిలో అనేక సంవత్సరాలుగా విధులు నిర్వహిస్తూ పాత్రికేయులకు, ప్రజలకు అందుబాటులో వుంటూ సేవలందిస్తున్నారని వారు కొనియాడారు. అదేవిధంగా కమిటీ ఉపాధ్యక్షులుగా రమేష్, గంగులప్ప, కార్యదర్శిగా గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా దొడ్డప్ప, కోశాధికారిగా హనుమంతు, గౌరవ అధ్యక్షులుగా లక్ష్మీపతి, గౌరవ సలహాదారులుగా శ్రీనివాసులు, గౌరవ ప్రచార కార్యవర్గ సభ్యునిగా వి.సోమశేఖర్, కార్యవర్గ సభ్యులుగా ఉత్తప్ప, గౌరవ కార్యవర్గ సభ్యులుగా రవిచంద్ర, రామకృష్ణ, సురేష్, ప్రకాష్‌రెడ్డి, రాజశేఖర్‌లను ఎన్నుకున్నారు.

## జర్నలిస్టులకు నూతన అక్రిడేషన్లు జారీ చేయాలి

- ఆర్డీఓకు వినతిపత్రం అందజేసిన పాత్రికేయులు.



సమస్యలపై ఆర్డీఓకు వినతిపత్రం ఇస్తున్న పాత్రికేయులు

కదిరి, ఆగస్టు 5 ప్రభాతవార్త

వర్కింగ్ జర్నలిస్టుల పై అక్రమంగా పెట్టిన కేసులు ఎత్తివేసి, నూతన అక్రిడేషన్లు మంజూరు చేయాలని ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (ఏపీయూడబ్ల్యూజే ) రాష్ట్ర మరి జిల్లా కమిటీ పిలుపుమేరకు మంగళవారం స్థానిక ఆర్డీఓ వివి శర్మకు పాత్రికేయులు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు శ్రీనివాస్ రెడ్డి, ప్రసాద్, ప్రవీణ్ కుమార్ రెడ్డిలు మాట్లాడుతూ జిల్లా స్థాయిలో అక్రిడేషన్ కమిటీలో జర్నలిస్టుల యూనియన్ కు ప్రాతినిధ్యం కల్పించాలని, హెల్త్ స్కీమ్ మరింత ప్రయోజనకరంగా నూతన స్కీమును అమలు చేయాలని చెప్పారు. జర్నలిస్టులకు బీమా పథకం తక్షణం పునరుద్ధించాలని, ఇళ్ల స్థలాలు మంజూరు చేసి ఇంటి నిర్మాణాలు సైతం ప్రభుత్వ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇతర రాష్ట్రాలలో అమలు చేస్తున్న పింఛన్ సౌకర్యం సైతం కల్పించాలన్నారు. స్పందించిన ఆర్డీవో సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కార దిశగా చర్యలు చేపడతానని హామీ ఇచ్చినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో పాత్రికేయులు జిలాన్, రామ్మోహన్, అజయ్, చంద్రశేఖర్ రెడ్డి, పాల్గొన్నారు.

## పి-4 పథకంతో పేదల జీవితాల్లో వెలుగులు

- టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్



పోస్టర్లను విడుదల చేస్తున్న టిడిపి నాయకులు, సచివాలయ సిబ్బంది

కదిరి, ఆగస్టు 5 ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పేదరిక నిర్మూలన కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రకటించిన జీరోపావర్టీ పి-4 పథకంతో పేదల జీవితాల్లో కొత్త వెలుగులు ఇస్తాయని, టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ పేర్కొన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని కుటాగుల 36వ వార్డులో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు లబ్దిదారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డైమండ్ ఇర్ఫాన్ మాట్లాడుతూ.. పి-4 పథకం పేదల జీవన శైలి మార్చే మార్గ దర్శి అన్నారు. అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం తీసుకుంటున్న ప్రతి అడుగు ప్రజల భవితకు బలమైన మద్దతు అన్నారు. అనంతరం పి-4కు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సచివాలయ అడ్మిన్ ఆశలత, టిడిపి నాయకులు హరి, ఆజాం బాషా, శ్రీరాములు, బాబాసాహెబ్, ప్రకాష్, గంగన్న, జయరామ్, శ్రీనివాసుల, సిబ్బంది పాల్గొన్నారు.

## పొలం పిలుస్తోంది కార్యక్రమం



రైతులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

నంబులపూలకుంట, ఆగస్టు 5 ప్రభాతవార్త

నంబుల పూలకుంట మండలంలోని బందారు చెట్లపల్లి, పి.కొత్తపల్లి గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఆయా గ్రామ సభల్లో మాట్లాడుతూ.. ఖరీఫ్ 2025 సం. సంబంధించి రైతులందరూ ఆయా రైతు సేవా కేంద్రాలను సంప్రదించి ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఈ పంట నమోదు చేసుకోకపోతే సకాలంలో ప్రభుత్వం ఇచ్చే పంట నష్ట పరిహారం, క్రాప్ ఇన్సూరెన్స్ గాని, యాంత్రీకరణ మొదలగు పథకాలకు అనర్హులుగా గుర్తించబడతారు. కనుక ఈ పంట నమోదు తప్పనిసరిగా చేయించుకోవాలి అని తెలిపారు. అలాగే పిఎం కిసాన్ పథకంకి సంబంధించి మండలంలో మొత్తం 6010 మంది లబ్ధిదారులకుగాను రూ.2000చొప్పున 1.20 కోట్లు అలాగే అన్నదాత సుఖీభవకి సంబంధించి 6658 మంది లబ్ధిదారులకు గాను ఒక్కొక్క రైతుకు రూ.5000 చొప్పున 3.32 కోట్లు రైతులు ఖాతాల్లో జమ అయ్యాయి అని వారు తెలిపారు. అలాగే లబ్ధి పొందని రైతులు ఎవరైనా ఉంటే పాస్ బుక్, ఆధార్ కార్డ్ జిరాక్స్‌తో సమీపంలోని రైతు సేవా కేంద్రాలకు గాని లేదా మండల వ్యవసాయ కార్యాలయాన్ని సంప్రదించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వి.లోకేశ్వర రెడ్డి, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీకృష్ణ నాయక్, ఆఫియా, రైతులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్లు వద్దు పాత మీటర్లే ముద్దు

జిల్లా రైతు సంఘం సభ్యులు శ్రీరాములు



విద్యుత్ అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నల్లచెరువు ఆగస్టు, 5 ప్రభాతవార్త

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యుత్ ఛార్జిలపై అవలంభిస్తున్న తీరు పై సి పి యం పార్టీ జిల్లా రైతు సంగం సభ్యులు తిరుమల కొండ శ్రీరాములు ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక నల్లచెరువు మండల కేంద్రంలోని మంగళవారం విద్యుత్ సబ్ స్టేషన్ కార్యాలయం ఎదుట గ్రామ ప్రజలు నిరసన కార్యక్రమం చేపట్టారు. శ్రీరాములు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటు రైతులకు, ఇటు ఇండ్లపై అమాంతంగా విద్యుత్ ఛార్జిలు పెంచుతున్నారన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలోని ఇంటి యజమాని నెల నెలా పరిమితికి మించి వస్తున్న విద్యుత్ ఛార్జిలను చూసి ఆవేదన చెందుతున్నారన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో వ్యవసాయ బోరు బావులకు స్మార్ట్ మీటర్లు బిగిస్తామని ప్రకటన చేయడంతో అప్పటి ప్రతి పక్ష పార్టీ అయినా తెలుగుదేశం నాయకులు మాజీ మంత్రి నారా లోకేష్ వైసీపీ ప్రభుత్వం విచ్చల విడిగా కరెంట్ ఛార్జిలు పెంచుతొందని దానివల్ల రైతు ఇబ్బంది పడుతున్నారని ఎవ్వరు కూడా స్మార్ట్ మీటర్లు బిగించుకోవద్దండి అని చెప్పిన నారా లోకేష్ మరి ఇప్పటి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు కేవలం వ్యవసాయ బోరు బావులకే కాదు ఇంటింటికి స్మార్ట్ మీటర్లు బిగించే ప్రయత్నం జరుగుతోంది. మరి ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు ఏమని సమాధానం చెపుతారని నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న స్మార్ట్ మీటర్ల పద్ధతిని రద్దు చేసి పాత మీటర్ల నే కొనసాగించి రైతులకు మరియు ప్రజలపై విద్యుత్ ఛార్జిల మోత తగ్గించాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజులలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న తీరుకు వ్యతిరేకంగా ఉద్యమాలు, రాస్తారోకో లు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నల్లచెరువు మండల రైతు సంఘం సభ్యులు వెంకటస్వామి, సిపియం మండల కమిటీ సభ్యులు శ్రీరాములు గ్రామ ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## తల్లిపాలే చంటి పిల్లలకు అసలైన పౌష్టికాహారం

- కదిరి సిడిపిఓ రాధిక




తల్లిపాల వారోత్సవ సమావేశంలో మాట్లాడుతున్న సిడిపిఓ

కదిరి, ఆగస్టు 5 ప్రభాతవార్త

చంటి పిల్లలకు తల్లిపాలకు మించిన పౌష్టికాహారం ఏదీ లేదని కదిరి సీడీపిఓ రాధిక పేర్కొన్నారు. ఈ విషయంలో తల్లులు ఏమాత్రం నిర్లక్ష్యం వహించిన తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని ఆమె హెచ్చరించారు. తల్లిపాల వారోత్సవాల సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ ఆదేశాల మేరకు మంగళవారం కదిరి అర్బన్ పరిధిలోని కుటాగుళ్ల 2 అంగన్వాడి కేంద్రం నందు తల్లిపాల వరోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి అంగన్వాడి పరిధిలోని పలువురు తల్లులు వారి పిల్లలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిడిపిఓ రాధిక మాట్లాడుతూ..సాధారణంగా చంటి పిల్లలకు పాలు ఇవ్వడం కోసం నేటి తరం తల్లులు ఆసక్తి చూపకపోవడం జరుగుతోందన్నారు. అయితే ఇది ఏమాత్రం అటు తల్లికి ఇటు చంటి పిల్లలకు ఇరువురికి కూడా నష్టదాయకమే అన్నారు. వాస్తవానికి మహిళలు ప్రసవం అనంతరం తమ ఆరోగ్యం, అదేవిధంగా అందాన్ని దృష్టిలో పెట్టుకొని, తమ చంటి పిల్లలకు పోత పాలు పట్టడం జరుగుతోందని ఇది ఎంత మాత్రం ఆమోదయోగ్యం కాదన్నారు. చంటి పిల్లలకు తల్లి ముర్రుపాలు మొదులుకొని, సుమారు ఏడాది పాటు తల్లిపాలు ఇవ్వడం వలన చంటి పిల్లల ఆరోగ్యం తో పాటు ఏమాత్రం డోకా లేకుండా ఉంటుందన్నారు. పోత పాలు వలన చంటి పిల్లలు ఆరోగ్యం దెబ్బతిని, వారికి పాలు ఇవ్వనందుకు తల్లుల ఆరోగ్యం కూడా దెబ్బ తినే ప్రమాదం ఉందనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఇలాంటి విషయాలను తెలియజేయడం కోసమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసి, చంటి పిల్లలకు అదేవిధంగా తల్లులకు ఇంకా యువతులకు పౌష్టికాహారం అందించడం జరుగుతుందని ఆమె ఈ సందర్భంగా గుర్తు చేశారు. కావున ఈ విషయంలో అంగన్వాడీ కేంద్రంలోని కార్యకర్త, ఆయాల సేవలను వినియోగించుకుని ప్రతి తల్లి వారి పిల్లలను ఆరోగ్యంగానూ ఆనందకరంగాను ఉండేవిధంగా చూసుకోవాల్సిన బాధ్యత ఎంతో ఉందన్నారు. ఇందుకోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెడుతున్న పథకాలను సజీవనం చేసుకోవాలని సిడిపిఓ సూచించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ లక్ష్మి కార్యకర్తలు రామలక్ష్మి, పలువురు తల్లులు పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్‌పై ప్రజలకు అవగాహన ర్యాలీ

అనంతపురం రూరల్,ఆగస్టు 05 ప్రభాతవార్త



వాట్సప్ గవర్నెన్స్ పై ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్ మండలం కురుకుంట గ్రామం లో నివసించే ప్రజలకు మంగళవారం వాట్సాప్ గవర్నెన్స్ పై మన మిత్ర ప్రజల చేతిలో ప్రభుత్వం అనే నినాదం తో గ్రామము లో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించడం జరిగిందని గ్రేడ్ 2 పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి తెలిపారు. ఈ సందర్భంగా గ్రేడ్2పంచాయతీ కార్యదర్శి సర్దార్ వలి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్, రాప్తాడు ఎమ్మెల్యే, డిపిఓ ప్రతి నెల 5వ తేదీ ప్రతి గ్రామంలోని సచివాలయ పరిధిలో వాట్సప్ గవర్నన్స్ పై ప్రజలకు అవగాహన కోసం ర్యాలీ నిర్వహించాలని ఆదేశించడంతో గ్రామంలో ర్యాలీ నిర్వహించామన్నారు. దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్లో వాట్సాప్గవర్నెన్స్ను తీసుకురావడం జరిగిందని, ఒక నంబర్ ద్వారా 200 లకు పైగా సేవలు అందించడం జరుగు తుందని, 9552300009అనే నంబర్పై అవగాహన కల్పించామన్నారు. మన మిత్ర వాట్సాప్ గవర్నెన్స్ పై ప్రజలకు సచివాలయాలసిబ్బంది, ఏఎన్ఎంలు, విద్యార్థులతో కలసి గ్రామంలోని వీధుల్లో ర్యాలీ నిర్వహించి, అదే విధంగా హర్ ఘర్ తిరంగా ప్రజలకు అవగాహన కల్పించామన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్మార్ట్ మీటర్ల కనిపిస్తే పగులకొట్టమన్న లోకేష్

- ఇప్పుడు తండ్రి కొడుకులు స్మార్ట్ మీటర్ల గురించి ఎందుకు మాట్లాడడం లేదు
- చిరుతల మల్లికార్జున సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి
- విద్యుత్ ఛార్జీల పెంపు, అదానీ ఒ ప్పందాలపై సీపీఐ నిరసనాగ్రహం




విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, అగస్ట్ 05 ప్రభాతవార్త

గతంలో స్మార్ట్ మీటర్లు కనిపిస్తే నారా లోకేష్ పగులకొట్టమని పిలుపునిస్తే.. చంద్రబాబు బాదుడే బాదుడు అంటూ ప్రచారాలు చేశారని.. కానీ ఇప్పుడు కూటమి ప్రభుత్వం ఏం చేస్తోందని సీపీఐ నాయకులు నిలదీశారు. విద్యుత్ ఛార్జీల పెంపు, స్మార్ట్ మీటర్లు, అదానీతో ఒప్పందాలకు వ్యతిరేకంగా అనంతపురంలో సీపీఐ నాయకులు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతపురం రూరల్ మండల సమితి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. బళ్లారి బైపాస్ లోని విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద సిపిఐ అనంతపురం రూరల్ మండల సహాయ కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ అధ్యక్షతన ధర్నా నిర్వహించారు. ఈకార్యక్రమంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి మల్లికార్జున, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పి.రామక్రిష్ణ రాప్తాడు నియోజకవర్గ కార్యదర్శి ఎం.రమేష్ ఇతర ముఖ్య నాయకులు హాజరయ్యారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసన వ్యక్తం చేశారు. ఈసందర్భంగా చిరుతల మల్లికార్జున మాట్లాడుతూ గత ప్రభుత్వం అదానితో చేసుకున్న విద్యుత్ ఒ ప్పందాలను రద్దు చేస్తామని, వైసీపీ ప్రభుత్వంలో పెంచిన విద్యుత్ ఛార్జిలను తగ్గిస్తామని, స్మార్ట్ మీటర్లకు వ్యతిరేకమని చెప్పి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు. గత ప్రభుత్వం అదానీ చేసుకున్న సెకీ ఒ ప్పందం వలన ప్రజల పై విద్యుత్ ఛార్జీల భారం పడుతోందన్నారు. స్మార్ట్ మీటర్లుకనిపిస్తేపగులకొట్టాలని నారా లోకేష్ పిలుపునిచ్చిన విషయాన్ని గుర్తుచేశారు. కానీ ఈ రోజు యథేచ్ఛగా స్మార్ట్ మీటర్లు బిగిస్తున్నారన్నారు. షిర్డిసాయి, అదానీ కంపెనీలతో చేసుకున్న ఒప్పందాలను కొనసాగిస్తున్నారన్నారు. గతంలో బాదుడే బాదుడు అని చెప్పి చంద్రబాబు.. అధికారంలోకి వచ్చాక 15వేల 480కోట్ల రూపాయల భారాన్ని ప్రజలపై మోపుతున్నారన్నారు. ప్రభుత్వ చర్యల వలన వినియోగదారుడికి తెలియకుండానే ఛార్జీల భారం పడుతోందన్నారు. ఇప్పటికైనా చంద్రబాబు, లోకేష్ స్పందించి విద్యుత్ ఛార్జీలు తగ్గించాలని, అదానీతో ఒప్పందాలను రద్దు చేసుకోవాలని, స్మార్ట్ మీటర్లను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేదంటే విద్యుత్సౌర్లను ముట్టుకున్నట్టేనని మల్లికార్జున హెచ్చరించారు.. ఈ కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో సిపిఐ రాప్తాడు నియోజకవర్గ నాయకులు శ్రీకాంత్, రైతు సంఘం జిల్లా నాయకులుపి.వన్నారెడ్డి ,వృత్తి దారుల సమాఖ్య నాయకులు పోతులయ్య యువజన సమాఖ్య నియోజకవర్గ కార్యదర్శి ధనుంజయ ,రాము ,మన్నేల వెంకటరాముడు, గోవిందు, రెడ్డప్ప, అక్కులన్న ,నరసింహులు,నారాయణస్వామి, యుగంధర్ రెడ్డి,తిరుపాల్ నాయక్,కుళ్లాయప్ప,వెంకటేష్, మహేంద్ర, లక్షినాయక్ పాల్గొన్నారు

## ప్రతి ఇంటికీ అభివృద్ధి..ప్రతి జీవితానికి ప్రగతే పీ4 లక్ష్యం

**-పీ4 ఉరవకొండ గ్రామసభలో డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్**



ఉరవకొండ మేజర్ పంచాయతీ ఆవరణంలో నిర్వహించిన పీ4 గ్రామసభలో మాట్లాడుతున్న డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్

**ఉరవకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త**

ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో ప్రతి ఇంటికీ అభివృద్ధి..ప్రతి జీవితానికి ప్రగతిని అందించాలన్నదే పీ4 ఉద్దేశమని డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్ అన్నారు. ఉరవకొండ పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో మంగళవారం సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ ఆధ్వర్యంలో పీ4 గ్రామసభ జరుగగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో



హాజరైన సచివాలయ సిబ్బంది,

పి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ పీ4 అనేక బృహత్తర కార్యక్రమని ప్రభుత్వ ఉద్దేశాన్ని ప్రతి ఒక్కరూ గమనించి కుటుంబాలను దత్తత తీసుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర విజన్ 2027లో భాగంగా 2029 నాటికి ఇదివరకే గుర్తించబడిన బంగారు కుటుంబాలన్నింటినీ పేదరికం నుండి నిర్మాణాత్మకమైన, విస్తరింపచేయదగు నమూనా ద్వారా అభివృద్ధి చేయడానికి నిర్ణయించిందన్నారు. బంగారు కుటుంబాలను సమీక్షించి నిబంధనల మేరకు అర్హత కల్గిన కుటుంబాలను గుర్తించడానికి చర్యలు తీసుకొంటున్నామన్నారు. ఈ సందర్భంగా బంగారు కుటుంబాల జాబితాపై సామాజిక తనిఖీ నిర్వహించారు. నిబంధనలకు అనుసరించి ఇదివరకు గుర్తించిన బంగారు కుటుంబాల్లో అవసరమైన మార్పులు, చేర్పులు చేపట్టారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో శంకర్, వార్డు సభ్యులు పి.నిరంజన్‌గౌడ్, చేజాల ప్రభాకర్, వేల్పుల వాసుదేవుడు, ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ డివిజినల్ సభ్యుడు కౌకుంట్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## గృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించొద్దు..!

**-విద్యుత్ శాఖ డీఈఈ కార్యాలయం ముందు సీపీఎం ధర్నా**

**-పెంచిన విద్యుత్ సర్దుబాటు చార్జీలు రద్దు చేయాలని డిమాండ్**

**ఉరవకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త**



అధికారికు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

గృహాలకు విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించ రాదని డిమాండ్ చేస్తూ సీపీఎం పార్టీ మంగళ వారం పట్టణంలోని విద్యుత్‌శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆపరేషన్స్) కార్యాలయం ముందు ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా పార్టీ డివిజినల్ కార్యదర్శి ఎ.రంగారెడ్డి, మండల కార్యదర్శి ఎస్.మధుసూదన్ మాట్లాడుతూ ప్రజలపై విద్యుత్ భారాన్ని తగ్గిస్తామని కూటమి నేతలు ఎన్నికల్లో హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోనే 15,485 కోట్ల రూపాయలను సర్దుబాటు చార్జీల పేరుతో ప్రజలపై భారం మోపారని ఇప్పుడు మరో 12,700 కోట్ల భారాన్ని వేయడానికి సన్నద్ధమవుతున్నారని వాపోయారు. ప్రభుత్వం నాలుగు రకాల విద్యుత్ సర్దుబాటు చార్జీలు వసూళు చేస్తుండటంతో విద్యుత్ బిల్లులు అధికంగా వస్తుండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. స్మార్ట్ మీటర్లను బిగించిన అనంతరం షాపులు, చిన్న పరిశ్రమలకు రెండు, మూడు రెట్లు, కొందరికి పదిరెట్లు చార్జీలు పెరిగాయన్నారు. మీటరుకు అయ్యే ఖర్చు 10వేల నుండి 17వేల రూపాయలు ప్రతినెలా కరెంటు బిల్లుతోపాటు భారం మోపుతున్నా రన్నారు. అదానీ స్మార్ట్ మీటర్లను, సోలార్ విద్యుత్ ఒప్పందాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. గృహాలకు స్మార్ మీటర్ల బిగింపును ఆపాలని, పాత మీటర్లను కొనసాగిస్తూ పాత పద్దతిలోనే మీటర్ రీడింగ్ అమలు చేయాలన్నారు. గృహాలకు స్మార్ట్ మీటర్లు పెట్టకుండా ఇదివరకే దుకాణాలకు పెట్టిన స్మార్ట్ మీటర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. ధర్నా అనంతరం అధికారులకు వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో పార్టీ సభ్యులు మురళి, వీరాంజినేయులు, రామాంజినేయులు నాయక్, సిద్దప్ప, శీనప్ప, సూర్యనారాయణ, కౌలు రైతు సంఘం నాయకులు సుంకన్న, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలు బిడ్డలకు అమృతంతో సమానం

**అగళి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



తల్లిపాల వారోత్సవంలో పాల్గొన్న బాలింతలు గర్బిణీలు

కలెక్టర్‌తోపాటు సిడిపిఓ నాగమల్లేశ్వరి ఆదేశాల మేరకు తల్లిపాల వారోత్సవా లలో భాగంగా తల్లి పాల వారోత్సవాల గురించి తెలియజేస్తూ తల్లులకు, బాలింతల కు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముర్రు పాలు ప్రాముఖ్యతను అమృతంతో పోల్చి బాలింతలకు వివరించా రు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒక్కొక్కరు ఒక్కొక్కటి చొప్పున మొక్కలు నాటి బిడ్డ పేరు పెట్టాలని సూచించారు. అగళి, మధూడి గ్రామాల్లో జరిగిన తల్లిపాల వారోత్సవంలో తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ లీలావతి, హెల్త్ సూపర్‌వైజర్ జయమ్మ, జ్ఞానేశ్వరి, మండలంలోని అంగన్‌వాడీ కార్యకర్తలు, గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.

## శ్రావణ మంగళవారం పురస్కరించుకుని మారెమ్మ కొల్హాపురి మహాలక్ష్మికి ఘనంగా పూజలు



**అగళి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

శ్రావణ మంగళవారం పురస్కరించుకుని అగళి మారెమ్మతోపాటు రత్నగిరి కొల్హాపురి మహాలక్ష్మికి ప్రత్యేకంగాపూజలు నిర్వహించారు. దేవతల మూల విరాట్‌లను వివిధ రకాల పూలతో, విద్యుత్ దీపాలతో అలంకరించారు. వేకువ జాము నుంచే అమ్మవారికి పూజలు నిర్వహించారు. శ్రావణమాసం ప్రత్యేకంగా మంగళవారం రోజు దేవీ పూజల్లో పాల్గొంటే అన్ని మంచే జరుగుతాయని, శుభాలుకలుగు తాయని భక్తుల విశ్వాసం. ముఖ్యంగా అమ్మవార్లకు హారతులు పట్టి పూజలు నిర్వహించడం ఇక్కడి విశేషం. వేపాకు, గన్నేరు పూలతో చలవపిండితో చేసిన హారతులను ప్రదక్షిణ నిర్వహించారు. అనంతరం మహా మంగళహారతి, తీర్థప్రసాదాలతో కార్యక్రమాన్ని ముగించారు.

## టిడిపితో రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### - గుమ్మనూరు ఈశ్వర్

**గుత్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



ప్రజలకు కరపత్రాలు అందచేస్తున్న గుమ్మనూరు ఈశ్వర్

గత ప్రభుత్వ హయాంలో ఆర్థిక సంక్షోభంలో కూరుకు పోయిన రాష్ట్రాన్ని టిడిపి అధినేత, ముఖ్యమంత్రి చంద్ర బాబునాయుడు అభివృద్ధి పథంలో తీసుకెళుతున్నారని ఎమ్మెల్యే తనయుడు, గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. గుత్తి మున్సిపాలిటీ పరిధిలోని 7వబ్లాక్‌లో మంగళవారం ఆయన సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం, రైతు భరోసా, పెంచిన పెన్షన్ల పంపిణీ, త్వరలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తదితర పథకాలను తమ ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాలనీలో టిడిపి పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ ఎంకె చౌదరి, ప్రధాన కార్యదర్శి ప్రసాద్, నాయకులు ఈశ్వరయ్య, మందల నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల చేతుల్లో ప్రభుత్వ సేవలు



ర్యాలీ చేస్తున్న దృశ్యం

**గుత్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిన వాట్సాప్ గవర్నెన్స్ ద్వారా ప్రజలకు సంబంధించిన 800 సేవలను ప్రజలకు మన మిత్ర యాప్ ద్వారా అందుబాటులో వుంటాయని మున్సిపల్ కమీషనర్ జబ్బార్‌మియా తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయం నుండి ఎన్టీఆర్ సర్కిల్ మీదుగా గాంధీచౌక్ వరకు ర్యాలీ నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ విభాగము సంబంధించి 59 సేవలను బాధ్యతతో అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మహబూబ్‌బాషా, ఆరోగ్య కార్యదర్శి నెట్టికల్లు, మెప్మా అధికారులు చంద్రశేఖర్, ప్రసన్న, సచివాలయం సిబ్బంది, మెప్మా ఆర్‌పిలు, స్వయం సహాయక సంఘం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై...వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ గళం

**- జిల్లాలోని వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు జారీ చేయాలి**

**- వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలి - గోరంట్ల తహశీల్దార్ మారుతికి వినతిపత్రం అందచేసిన జర్నలిస్టులు**



తహశీల్దార్‌కు వినతిపత్రం అందచేస్తున్న గోరంట్ల జర్నలిస్టులు

**గోరంట్ల, ఆగస్టు 5 ప్రభాతవార్త**

వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు వెంటనే జారీ చేయాలని అలాగే జర్నలిస్టుల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఏపియుడబ్ల్యుజె రాష్ట్ర మరియు జిల్లా కమిటీ పిలుపు మేరకు ఆగస్టు 5వతేదీ రాష్ట్రవ్యాప్త కోర్కెల దినంలో భాగంగా గోరంట్ల పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ మారుతిని కలసి గోరంట్ల మండలంలోని జర్నలిస్టులు డిమాండ్ల పరిష్కారం కోసం మంగళవారం వినతిపత్రం అందచేశారు. అదేవిధంగా ప్రభుత్వం వర్కింగ్ జర్నలిస్టులకు కొత్త అక్రిడేషన్లు జారీ చేయడంలో జాప్యం చేస్తోందని అక్రిడేషన్లు లేకపోవడంతో జర్నలిస్టులు పలు సదుపాయాలను సౌకర్యాలను కోల్పోతున్నారన్నారు, గత ప్రభుత్వ హయాంలో అడ్డగోలు నిబంధనలతో అసంబద్ద నియమాలతో అక్రిడేషన్ల సంఖ్యను 9 వేలకు కుదించిందని పాత అక్రిడేషన్ల గడువును పదేపదే పొడిగిస్తూ కొత్త అక్రిడేషన్లు ఇవ్వకుండా గత ప్రభుత్వం తీవ్రంగా వేధించిందన్నారు. దీంతో అర్హులైన జర్నలిస్టులకు అక్రిడేషన్లు లేకపోవడమే కాకుండా వారికి హెల్త్ కార్డులు పొందే అవకాశాన్ని కోల్పోయారని తెలిపారు. గత ప్రభుత్వం అమలు చేసిన అడ్డగోలు నియమాలను సవరించి పనిచేస్తున్న జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్లు జారీచేస్తామని కూటమి ప్రభుత్వం హామీ ఇచ్చిందని, అయితే అక్రిడేషన్లు నియమాల సవరణకు సంబంధించి కొత్త జిఒ విడుదల కాలేదన్నారు. దీంతో గతప్రభుత్వం నాటిఅక్రిడేషన్లు మాత్రమే కొనసాగుతున్నాయన్నారు, ఈ ఏడాదిలో పాత అక్రిడేషన్ల గడువును ఇప్పటికే మూడుసార్లు పొడిగించాలని ప్రస్తుతం కొనసాగుతున్న ఆ గడువు ఆగస్టు 31 నాటికి ముగిస్తుందన్నారు, మరోసారి పొడిగించకుండా అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రిడేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు, అలాగే రాష్ట్ర, జిల్లా స్థాయి అక్రిడేషన్ కమిటీల్లో జర్నలిస్టుల యూనియన్‌కు ప్రాతినిధ్యం కల్పించాలన్నారు, వర్కింగ్‌జర్నలిస్ట్ హెల్త్ స్కీం మరింత ప్రయోజనకరంగా తీర్చిదిద్దాలని స్కీం అమలులో ఎదురవుతున్న సమస్యల పరిష్కారానికి ఒక ప్రత్యేక పర్యవేక్షక యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టుల ప్రమాద బీమా పథకాన్ని తక్షణం పునరుద్ధరించాలన్నారు, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీని నిలబెట్టుకోవాలన్నారు, విశ్రాంత పాత్రికేయులకు ఇతర రాష్ట్రాల్లో అమలు చేస్తున్న పాత్రికేయ పింఛన్ పథకాన్ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూడా ప్రారంభించాలని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా తమ డిమాండ్లను జిల్లా అధికారులకు మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకెళతామని తహశీల్దార్ మారుతి హామీ ఇచ్చారు, ఈ కార్యక్రమంలో బీరే ఈశ్వర్ రాయల్ ఏపియుడబ్ల్యుజె జిల్లా ఉపాధ్యక్షులు, గోవిందరెడ్డి, బి.సురేంద్రనాథ్, ఖాజీమస్తాన్‌ఖాన్, గంగాధర్, నందిని, లక్ష్మినారాయణ, మదాసీ క్రిష్టప్ప, వెంకటేష్, ఫక్రోద్దిన్, ఇబ్రహీం, నరసారెడ్డి, వెంకటశివ తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థికసాయం

**గుంతకల్లు, ఆగస్టు 5 ప్రభాతవార్త**

పట్టణంలోని పాతగుంతకల్లు గాంధీనగర్‌లో నివాసముంటున్న నిరుపేద కుటుంబానికి ఆ నలుగురు సేవాసమితి ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందించి మానవత్వం చాటుకున్నారు. నాలుగు రోజుల క్రితం ఇంటి యజమాని రమేష్ మృతి చెందాడు. మృతునికి నాలుగేళ్ల పాప, మూడు నెలల బాబు వున్నారు. రెండు రోజుల క్రితం కురిసిన వర్షాలకు ఇళ్లు శిథిలావస్థకు చేరి దయనీయ పరిస్థితుల్లో జీవిస్తున్నారు. వారి కుటుంబ ఆర్థిక పరిస్థితిని తెలుసుకున్న ఆ నలుగురు సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మంజుల వెంకటేష్ మంగళవారం వారి ఇంటికి వెళ్లి ఆర్థిక సాయం అందించారు. కుటుంబ సభ్యులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సమితి సభ్యులు మొండ్ల కేశవ, తదితరులు పాల్గొన్నారు.

## మీటర్లకు స్మార్ట్ మీటర్లను ఏర్పాటు చేయొద్దు

### సిపిఐ నాయకులు నిరసన

**సోమందేపల్లి ఆగస్టు 5 ప్రభాతవార్త**



విద్యుత్ సబ్ స్టేషన్ దగ్గర నిరసన వ్యక్తం చేస్తున్న సిపిఐ నాయకుల దృశ్యం

రాష్ట్రవ్యాప్తంగా రైతుల మోటార్లకు స్మార్ట్ మీటర్లను అమర్చవద్దంటూ సిపిఐ నాయకులు స్థానిక విద్యుత్ సబ్ స్టేషన్ వద్ద మంగళవారం నిరసన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో పెంచిన విద్యుత్ ఛార్జీలు స్మార్ట్ మీటర్లు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో విద్యుత్ కార్యాలయం దగ్గర నిరసన కార్యక్రమం చేసి డిమాండ్లతో కూడిన వినతిపత్రం విద్యుత్ ఏఈపరమేశ్వర్‌రెడ్డికి సమర్పించారు. గత జగన్ ప్రభుత్వంలో అదాని కంపెనీ ఒప్పందంతో 10100000 వేలకోట్ల భారాన్ని ప్రజలపై మోపిందన్నారు, ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు మేము అధికారంలోకి వస్తే ఒప్పందాన్ని రద్దుచేసి స్మార్ట్ మీటర్లను రద్దు చేస్తామని ఎన్నికల హామీలో భాగంగా ఆమె ఇవ్వడం జరిగింది, కానీ, కూటమి ప్రభుత్వం స్మార్ట్ మీటర్లు బిగింపునకు అనుమతి ఇవ్వడం జరుగుతోంది, ప్రమాదకరమైన స్మార్ట్ మీటర్లు సింగల్ ఫేస్ కు 9000, త్రీ పేస్ కు 18000 చొప్పున ఖర్చవుతుంది ఆ ఖర్చును వినియోగదారుల నుంచి వసూలు చేస్తున్నారు దీన్ని తక్షణమే రద్దు చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ డిమాండ్ చేస్తుంది ఈ కార్యక్రమంలో ఏఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి రమేష్ వ్యవసాయ కార్మిక సంఘం అధ్యక్షులు బాలస్వామి, సిపిఐ మండల కార్యదర్శి రాజగోపాల్, సహాయ కార్యదర్శి అంజనమ్మ, మండల కమిటీ సభ్యులు గంగరాజు, శ్రీకాంత్, చంద్రశేఖర్, బాబాజాన్, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

## బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాపించాలి

**బత్తలపల్లి, ఆగస్టు 5 ప్రభాత వార్త**



తల్లిపాల ప్రాముఖ్యతను వివరిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్

ప్రతితల్లి బిడ్డ పుట్టిన ఆరు నెలల వరకు తల్లిపాలు మాత్రమే తాపించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ దేవమని తెలియజేశారు. మంగళవారం డి. చెర్లోపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో తల్లి పాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సమావేశానికి సూపర్ వైజర్ దేవమణి హాజరై తల్లి పాల ప్రాముఖ్యతను వివరించారు. తల్లిపాలే బిడ్డకి మొదటి టికా వలె పని చేస్తుందని, అందువల్ల ఖచ్చితంగా తల్లిపాలు బిడ్డకిఇవ్వాలని, బిడ్డ పుట్టిన 6నెలలు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలన్నారు. ఇంక ఏ పదార్థాలు ఇవ్వకూడదని, తల్లి పాలలో 90 . నీరు ఉంటుంది. అందువల్ల 6నెలల వరకు నీరు కూడా తాపకుడదు అని తెలియ జేశారు. ఈ సమావేశంలో హెడ్మాస్టారు పతీంద్ర, గురుదేవి, గర్భవతులు, బాలింతలు, తల్లులు, అంగన్ వాడి వర్కర్లు డి. జయసుధ కె. రమాదేవి. సి. శివలక్ష్మిణలు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి ఏపీయుడబ్ల్యుజె



డిప్యూటీ తాసిల్దార్ కు జర్నలిస్టుల సమస్యలపై వినతిపత్రం అందజేస్తున్న పాత్రికేయులు

**సోమందేపల్లి ఆగస్టు 5 ప్రభావార్త**

జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏపీయుడబ్ల్యుజె ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్‌కు మంగళవారం జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని సమర్పించారు జర్నలిస్టుల సంక్షేమంకోసం జర్నలిస్టుల హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, జర్నలిస్టులకు 3 సెంట్లు ఇంటి స్థలం కేటాయించాలని, ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించాలని, జర్నలిస్టులకు ఉద్యోగ భద్రత కల్పించాలి, జర్నలిస్టులకు వెంటనే అక్రిడేషన్లు మంజూరు చేయాలని, గతంలో రాష్ట్రవ్యాప్తంగా 23,000 వేల మందికి అక్రిడేషన్లు కలిగిన జర్నలిస్టులు పనిచేసేవారని గత ప్రభుత్వంలో నిబంధనలతో 9000 వేల అక్రిడేషన్లు కు కుదించారని ఈ ప్రభుత్వమైనా వెంటనే అర్హులైన వర్కింగ్ జర్నలిస్టుల అందరికీ అక్రిడేషన్లు ఎలాంటి జాప్యం లేకుండా అందజేయలని తదితర సమస్యలతో కూడుకున్న వినతి పత్రాన్ని ఏపీయుడబ్ల్యుజె ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా పాత్రికేయులు మాట్లాడుతూ పక్క రాష్ట్రాలలో సీనియర్ పాత్రికేయులకు పెన్షన్ అందజేస్తున్నారని,మన రాష్ట్రంలో కూడా పెన్షన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేయాలని,హెల్త్ స్కీమ్ ప్రవేశపెట్టాలని అక్రిడేషన్ల కమిటీలలో రాష్ట్ర,జిల్లా స్థాయి పాత్రికేయులకు చోటు కల్పించాలని, ప్రమాద బీమా సౌకర్యం ఏర్పాటు చేయాలని, తదితర డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో సుధీర్ రెడ్డి, శ్రీనివాసులు, జి మహేష్ యాదవ్, ఆదినారాయణ, శివయ్య, మనోహర్, సాయి, ఎలక్ట్రానిక్ మీడియా అరుణ్, లక్ష్మీకాంత్, మధు,రామాంజనేయులు,సురేష్, బాబా పాల్గొన్నారు.

## నూతన పోలీస్ కానిస్టేబుల్‌లకు ఘన సన్మానం

**తాడిమర్రి ఆగస్టు 5 (ప్రభాతవార్త)**



నూతన పోలీస్ ఉద్యోగం సాధించిన యువకులను సన్మానిస్తున్న ఎస్ఐ కృష్ణవేణి, శీనా నాయక్

ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ రాత పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించి కానిస్టేబుల్ గా ఎంపికైన మండల యువకులకు మంగళవారం ఘనంగా సన్మానం చేశారు. లైబ్రేరియన్ సీనా నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి స్థానిక ఎస్సై కృష్ణవేణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ గా ఎంపికైన శ్రీకాంత్, ఓంకార్, వినోద్ కుమార్, దేవేంద్ర గౌడ్, వీరేంద్ర , సునీల్ పవన్ కిరణ్ కుమార్ రెడ్డిలకు కండువాలు కప్పి సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఎస్సై కృష్ణవేణి లైబ్రేరియన్ సీనా నాయక్ లు మాట్లాడుతూ గ్రంథాలయాలలో పోటీ పరీక్షలకు అవసరమయ్యే పుస్తకాలను చదువుకొని ఉద్యోగాలు సాధించిన యువకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. వృత్తి ధర్మాన్ని విలువలను కాపాడుకుంటూ ముందుకు దూసుకు వెళ్లి మంచి పేరు ప్రతిష్టలు సంపాదించాలని ఆకాంక్షించారు.

## ప్రజల సమస్యల పరిష్కారానికి మొదటి ప్రాధాన్యత

**మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో పరిటాల శ్రీరామ్**

**బత్తలపల్లి, ఆగస్టు 5 ప్రభాతవార్త**



యర్రాయపల్లిలో అర్జీలు స్వీకరిస్తున్న పరిటాల శ్రీరామ్

ప్రజల నుండి అందుతున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకు వెళ్లి వాటి పరిష్కారం అయ్యేం దుకు మొదటి ప్రాధాన్యత ఇస్తామని ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని యర్రాయ పల్లి,దంపెట్ల గ్రామాలలో వేరువేరుగా మీ సమస్య మా బాధ్యత కార్యక్రమం నిర్వహించారు.యర్రయపల్లిలో జరిగిన కార్యక్రమానికి విచ్చేసిన పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ ధర్మవరం నియోజకవర్గ వ్యాప్తంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని ప్రజల నుండి అందుతున్న సమస్యలను గుర్తించి ఆయా శాఖల అధికారుల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతన పరిష్కరిస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు.ప్రజల నుంచి వస్తున్న విజ్ఞప్తులపై ఆయా మండలాల టిడిపి నేతలు అధికారుల దగ్గరికి తీసుకువెళ్లి వేగంగా పరిష్కారం చూపించే ప్రయత్నం చేస్తారన్నారు. రాష్ట్ర స్థాయిలో తీసుకోవాల్సి న నిర్ణయాల మీద సంబంధిత మంత్రులు దృష్టికి తీసుకెళ్తామన్నారు. ప్రతి అర్జీకి స్థానిక నాయకులు బాధ్యత తీసుకునే విధంగా చూస్తామని శ్రీరామ్ తెలిపారు దంపెట్లలో జరిగిన కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు.

**మృతి చెందిన అంగన్వాడి కార్యకర్త కుటుంబానికి పరామర్శ:** మండలంలోని యర్రాయపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడి కార్యకర్త గత నెలలో మృతి చెందిన వాసంతి కుటుంబాన్ని ధర్మవరం టిడిపి ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ పరామర్శించారు. మృతికి గల కారణాలను కార్యకర్త భర్త నారాయణస్వామిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ జక్కంపూడి సత్యనారాయణ, తెలుగు రైతు నియోజకవర్గ అధ్యక్షుడు చల్లా శ్రీనివాసులు, టిడిపి మండల కన్వీనర్ గోనుగుంట్ల నారాయణరెడ్డి, సుబ్బరాయుడు, ముల్లగూరు వెంకటేష్,మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ ముళ్లగూరు అయ్యప్ప,గోనుగుంట్ల అమర్నాథ్,నెట్టెం రమణ, సంఘాల సూరి,బోయపాటి అప్పస్వామి,నెట్టెం అశోక్, రామాపురం కేశవ,వరిమడుగు కృష్ణారెడ్డి,కట్టకిందపల్లి విశ్వనాథ్, తరిగోపుల చౌదరి, బాలాంజనేయులు యాదవ్, తరిగోపుల చంద్రబాబు,ప్రభాకర్ రెడ్డి, చెర్లోపల్లి శేఖర్,చిదంబ రెడ్డి,తో పాటు టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 11 నుండి సమ్మెలోకి సత్యసాయి నీటి కార్మికులు

**వజ్రకరూరు ఆగస్టు 5 ప్రభాతవార్త**

సత్య సాయి నీటిపథకం కార్మికులు పెండింగ్లో ఉన్న నాలుగు నెలల వేతనాలు చెల్లించాలని , పథకం నిర్వహణకు అవసరమయ్యే పూర్తి బడ్జెట్ను రాష్ట్ర ప్రభుత్వం కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 11 నుండి సమ్మెలోకి వెళ్తున్నట్లు సత్యసాయి పథకం నీటి కార్మికులు ఒక ప్రకటనలో తెలిపారు. కార్మికులు మాట్లాడుతూ పథకం ద్వారా వెయ్యి గ్రామాలకు 10 లక్షల మంది ప్రజలకు 540 మంది కార్మికులు చే టి అందిస్తున్నామన్నారు. పథకం నిర్వహణకు ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం లేదన్నారు. 4 నెలల వేతనాలు చెల్లించలేదన్నారు. కుటుంబ పోషణకు, పిల్లల చదువుల ఖర్చుల కు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. పలుమార్లు అధికారులకు విన్నవించిన పట్టించుకోవడం లేదన్నారు. గత సంవత్సరం ప్రభుత్వం 33 కోట్ల రూపాయలను కేటాయిస్తే 2020 ఫిబ్రవరి నాటికి సరిపోయిందన్నారు ఈ సంవత్సరం కేవలం 13.7 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు అది కూడా మూడు నెలలకు ఒకసారి మూడు కోట్లు విడుదల చేస్తున్నారన్నారు పథకం పాత దయ్యేకొద్దీ నిర్వాహణ ఖర్చులు పెరుగుతాయని అన్నారు. ఖర్చులు తగ్గట్టుగా నిధులు కేటాయించకపోవడంతో కార్మికులపై తీవ్ర ఒత్తిడి పడుతుందన్నారు. సమ్మెకు దారి తీసిన పరిస్థితులు వివరిస్తూ సమాచారాన్ని ప్రజలకు ప్రభుత్వానికి వివరించడం జరుగుతుందన్నారు. ప్రజలు కార్మికుల పక్షాన నిలబడి న్యాయమైన డిమాండ్ సాధించుకునే వరకు వారికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు

## జర్నలిస్టులు డిమాండ్లను నెరవేర్చండి

**గుమ్మఘట్ట ఆగస్టు 05 ప్రభాత వార్త**



తహశీల్దార్ రజాక్‌వలి కి వినతిపత్రాన్ని అందజేస్తున్న జర్నలిస్టులు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది అయ్యింది అర్హులైన జర్నలిస్టులకు నేటికి కొత్త ఆక్రిడేషన్లు ఇవ్వలేదని, మూడు నెలలకు ఒక్క సారి పొడిగిస్తూ రెన్యూవల్ చేసుకుని వస్తూనే ఉందని, ఈ సారి పొడిగించకుండా కొత్త అక్రిడేషన్లు ఇవ్వాలని ఇప్పటికే అనేకసార్లు పొడిగిస్తూ వచ్చిన అక్రిడిటేషన్లు ఇక పొడిగించవద్దని, తక్షణమే కొత్త కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఎట్టి పరిస్థితుల్లోనూ అక్రిడిటేషన్ల పొడిగింపును అంగీకరించేది లేదని, కొత్త కార్డులు మంజూరు చేయవలసిందిగా గతంలో జర్నలిస్టులకు ఉన్న బీమా సౌకర్యాన్ని వెంటనే పునరుద్ధరించాలి . అర్హులైన జర్నలిస్టుల అందరికీ ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇల్లు నిర్మించాలని రిటైర్డ్ జర్నలిస్టులకు ఇతర రాష్ట్రాల్లో మాదిరి పెన్షన్ సౌకర్యం కల్పించాలని జర్నలిస్టులు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహశీల్దార్ రజాక్ వలి కి ఇచ్చారు ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాం రాజు రఘు , ఓబుళేష్, వీరన్న, పెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## పిల్లలకు సకాలంలో అన్నిటీకాలు వేయించండి

**వజ్రకరూరు ఆగస్టు 5 ప్రభాతవార్త**



ఆశావర్కర్లకు సూచనలు ఇస్తున్న వైద్యాధికారులు

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు మంగళవారం వైద్య అధికారి డాక్టర్ తేజస్వి, డాక్టర్ సర్దార్‌వలిల ఆధ్వర్యంలో ఆశా వర్కర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. వైద్య అధికారులు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశ వర్కర్లు ఏఎన్ఎంలు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో గడపగడపకు వెళ్లి ప్రజలకు సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవించే విధంగా గర్భవతులకు అవగాహన కల్పించాలన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా తల్లిపాల యొక్క ప్రాముఖ్యతపై ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ముర్రుపాలు బిడ్డకు శ్రీరామరక్ష అని తెలిపారు ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ లక్ష్మీదేవి, హెల్త్ ఎడ్యుకేటర్ సత్యనారాయణ, ఎంపిహెచ్ఈఓ గురు ప్రసాద్, సూపర్వైజర్లు సుశీలమ్మ, నాగ శంకర్, హెల్త్ అసిస్టెంట్ సంపత్ కుమార్, ఎంఎల్ హెచ్‌పిలు, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పిడుగు పడి మహిళ మృతి

**మడకశిర టౌన్ ఆగస్ట్ 5 ప్రభాతవార్త.**

మండల పరిధిలోని ఉప్పర్లపల్లి గ్రామానికి చెందిన గొర్రెల కాపరి రత్నమ్మ (45) పిడుగు పాటుకు గురై మృతి చెందింది మంగళవారం సాయంత్రం వర్షం మేఘావృతం ఐనా సందర్భంలో గొడుగు మించులు చోటుచేసుకున్న సందర్భంగా ఆమె పొలం నుండి గొర్రెలను తోలుకొని ఇంటికి వస్తున్న సందర్భంలో పిడుగుపాటుకు చిక్కి అక్కడికక్కడే మృతి చెందింది.

పిడుగు పడి మృతి చెందిన గొర్రెల కాపరి రత్నమ్మ →



## విద్యార్థి హక్కులు, వారి రాజకీయ చైతన్యంపై ప్రభుత్వం దాడి చేస్తోంది

**-ప్రభుత్వ జీవోకు వ్యతిరేకంగా ఉరవకొండలో ఏఐఎస్ఏ నిరసన**

ఉరవకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త



నిరసన తెలుపుతున్న ఏఐఎస్ఏ నాయకులు

విద్యార్థుల హక్కులు, వారి రాజకీయ చైతన్యంపై ప్రభుత్వం దాడి చేస్తోందని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఏ) నియోజకవర్గ కన్వీనర్ భీమేష్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 1వ తేదీన తీసుకొచ్చిన జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం పట్టణంలోని ఎస్సీ బాలుర సంక్షేమ వసతిగృహంవద్ద వారు నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భీమేష్ మాట్లాడుతూ పాఠశాలల్లోకి తల్లిదండ్రులు, పాఠశాల నిర్వహణ కమిటీ సభ్యులు తప్ప ప్రైవేటు వ్యక్తులకు అనుమతి లేదని చివరికి విరాళాలు ఇవ్వాలన్నా ముందస్తు అనుమతులు తీసుకోవాలని లేనిపోని నిబంధనలు పెట్టడం విద్యార్థుల హక్కులను కాలరాయడమే అవుతుందన్నారు. ఈ నిబంధనలు పాఠశాలల్లో విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు విద్యార్థి సంఘాలు బయట పెట్టకుండా చూడటానికే ప్రభుత్వం జీవో తీసుకొచ్చిందన్నారు. గతంలోనే విద్యార్థి సంఘాలపై నిషేదం విధించే ప్రయత్నాలు జరిగాయని వాపోయారు. ప్రభుత్వం ఉత్తర్వులు వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష కార్యదర్శుల హరినాయక్, విజయ్, సహాయ కార్యదర్శి మంజునాథ్, నాయకులు సాయి, వంశీ, ఈశ్వర్, సురేష్, విజయ్, శివశ ంకర్‌నాయక్ నందనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపక పోస్టుకు అర్హత కల్గినవారు దరఖాస్తు చేసుకోండి

**-ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ**

ఉరవకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ

ఉరవకొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళశాలలో ఖాళీగా ఉన్న చరిత్ర (హిస్టరీ) అతిథి అధ్యాపక పోస్టుకు అర్హత, ఆసక్తి కల్గినవారు దరఖాస్తు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి.ఆదినారాయణ తెలిపారు. మంగళవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడారు. ఈనెల 7వ తేదీన గురువారం ఉదయం 10 గంటలకు అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికేట్లతో కళాశాలలో జరిగే మౌఖిక పరీక్షకు హాజరు కావాలని సూచించారు. పీజీ, యూజీసీ నెట్, ఏపీ సెట్ విద్యార్హత ఉన్నవారు ఈ పోస్టుకు అర్హులన్నారు. పీహెచ్‌డీ చేసిన వారికి ప్రాధాన్యత కల్పించడం జరుగుతుందని ఇతర వివరాల కోసం మొబైల్ నంబర్ 94406 04244కు సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

## ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టం అమలు చేయాలి

**-విద్యాశాఖ విడుదల చేసిన నూతన జీవోను వెంటనే రద్దు చేయాలి**

**-అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య రాష్ట్ర కన్వీనర్ డక్కకుమార్**

ఉరవకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఏఐఎఫ్‌డీఎస్ రాష్ట్ర కన్వీనర్ డక్క కుమార్

ప్రైవేటు, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య (ఏఐఎఫ్‌డీఎస్) రాష్ట్ర కన్వీనర్ డక్కకుమార్ డిమాండ్ చేశారు. ఉరవకొండలో మంగళవారం ఏఐఎఫ్‌డీఎస్ సమావేశం సత్యసాయి జిల్లా కార్యదర్శి సాయినాథ్‌రెడ్డి అధ్యక్షతన జరుగగా ఆయనతోపాటు రాష్ట్ర నాయకులు సి.పి.నాగేంద్రకుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా డక్కకుమార్, సి.పి.నాగేంద్రకుమార్ మాట్లాడుతూ 1984లో జూన్‌లో ఉస్మానియా యూనివర్సిటీలో ఏర్పడిన యుఎస్ఎఫ్ దేశ వ్యాప్తంగా వచ్చిన నూతన సంబంధాలతో ఏఐఎఫ్‌డీఎస్‌గా 1999 డిసెంబర్‌లో ఆవిర్భవించిందన్నారు. విద్యాశాఖ నూతనంగా విడుదల చేసిన జీవోతో ప్రభుత్వ, కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులకు స్వేచ్ఛను హరిస్తుందన్నారు. దోపిడిదారులకు ఇష్టారాజ్యంగా దోపిడి చేసుకునేందుకు అనుమతిచ్చినట్టు ఆ జీవో ఉందన్నారు. విద్యార్థి సంఘాలు ప్రశ్నించే ప్రజాస్వామ్య వాదుల పోరాటాల గొంతుకను అణిచివేయాలని చూస్తోందన్నారు. డొక్కా సీతమ్మ పేరుతో అమలు చేస్తున్న మధ్యాన్న భోజన పథకాన్ని నాణ్యంగా అమలు చేయాలని సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర కిట్ల నాణ్యతను పెంచాలని డిమాండ్ చేశారు. కాగా సమావేశం సందర్భంగా 13 మందితో నూతన జిల్లా కమిటీను ఎన్నుకోగా సి.ఎం.సిద్ధును జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## 17న ఉరవకొండలో యుటీఎఫ్ భవన్ ప్రారంభోత్సవం

**-అతిథులతో కలిసి ఆహ్వాన పత్రికలను విడుదల చేసిన యూటిఎఫ్ నాయకులు**

ఉరవకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త



ఆహ్వాన పత్రికలను విడుదల చేస్తున్న దృశ్యం

ఉరవకొండ పట్టణంలో నూతనంగా నిర్మించిన యుటీఎఫ్ భవన్‌ను ఈనెల 17వ తేదీన రాష్ట్ర నాయకులచే ప్రారంభించుకోవడం జరుగుతోందని ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాయకులు తెలిపారు. మంగళవారం సాయంత్రం వారు యుటీఎఫ్ భవన్ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రికలను ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి.హెచ్.బి.షాషావలి, రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.వి.వి.రమణయ్య, జిల్లా అధ్యక్షులు వి.గోవిందరాజులుతో కలిసి స్థానిక నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యుటీఎఫ్ ఉరవకొండలో సొంత భవనాన్ని ప్రారంభించుకోవడం గర్వించదగ్గ విషయమని యుటీఎఫ్ భవనం ఉద్యమ కేంద్రంగా ఉద్యోగ ఉపాధ్యాయులకు అనేక రకాల సేవలను అందించేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఫెడరేషన్ నాయకులు మాట్లాడుతూ భవనం ప్రారంభోత్సవం సందర్భంగా విద్యా సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఎంఎల్‌సీ గోపీమూర్తి, మాజీ ఎంఎల్‌సీలు ముఖ్య అతిథులుగా హాజరవుతారన్నారు. జిల్లాలోని యుటీఎఫ్ నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు ఆర్.రామప్పచౌదరి, జిల్లా కార్యదర్శి సంజీవకుమార్, ఉరవకొండ, వ జ్రకరూరు, విడపనకల్లు బాధ్యులు శ్రీనివాసులు, ఉమాపతి, జయరాములు, లక్ష్మినారాయణ, ఎర్రిస్వామి, శ్రీనివాసగుప్త, బండయ్య, శ్రీధర్, రాము, నాగరాజు, షాలేం, ప్రసన్న, వన్నూరుస్వామి, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు సి.రాజశేఖర్, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సేవలను ప్రజలకు చేరువ చేయడానికి వాట్సప్ గవర్నెన్స్

**-ఉరవకొండలో అవగాహన ర్యాలీ నిర్వహించిన అధికారులు**



ఉరవకొండలో వాట్సప్ గవర్నెన్స్‌పై జరిగిన అవగాహన ర్యాలీ

ఉరవకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త

ప్రభుత్వ సేవలను పారదర్శకంగా ప్రజలకు మరింత చేరువ చేయడానికి ప్రభుత్వం వాట్సప్ గవర్నెన్స్ తీసుకొచ్చిందని డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ మన మిత్ర పేరుతో నూతన ప్రవేశ పెట్టిన వాట్సప్ గవర్నెన్స్‌పై మంగళవారం స్థానిక మేజర్ గ్రామ పంచాయతీ నుండి పట్టణ ప్రధాన వీధిలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్ మాట్లాడుతూ ప్రభుత్వ వాట్సప్ నంబర్ 95523 00009కు టెక్ట్స్ రూపంలోగాని, వాయిస్ రూపంలోనైనా సమాచారం ఇవ్వొచ్చన్నారు. ఇందులో మీకు కావాల్సిన సేవలను ఎంపిక చేసుకోగానే వాట్సప్‌లో ఏఐ ఆధారిత చాట్‌బాట్‌లో లభ్యమయ్యే అన్ని ప్రభుత్వ సేవల జాబితా కనిపిస్తుందన్నారు. అందులో మనకు కావాల్సిన సేవను ఎంపిక చేసుకొని వివరాలను పొందుపర్చి సేవలను పొందవచ్చని వివరించారు. వాట్సప్ గవర్నెన్స్‌తో జరిపిన చెల్లింపులు, లావాదేవీలకు సంబంధించి డిజిటల్ కాపీ, రశీదును డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మీనుగ లలిత, పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్, మండల పరిషత్ ఏవో శంకర్, వార్డు సభ్యులు చేజాల ప్రభాకర్, పి.నిరంజన్‌గౌడ్, వేల్పుల వాసుదేవుడు, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ పి.జయప్రకాష్‌గౌడ్, సచివాలయాలు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి రోడ్డు స్థలాన్ని పరిరక్షించండి

**-డిప్యూటీ ఎంపీడీవోకు కొకుంట్ల రవి వినతి**

ఉరవకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త



డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

జాతీయ రహదారి నుండి రాయంపల్లికు వెళ్లే దారిలో కబ్జాకు గురైన రోడ్డు స్థలాన్ని పరిరక్షించాలని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ డివిజినల్ సభ్యుడు కొకుంట్ల రవి కోరారు. పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీలో మంగళవారం జరిగిన పీ4 గ్రామసభలో ఆయన ఈ మేరకు డిప్యూటీ ఎంపీడీవో పి.సతీష్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొకుంట్ల రవి మాట్లాడుతూ ఉరవకొండ గ్రామ పొలం సర్వే నంబర్ 597లో 3.41 ఎకరాల భూమిలో భూమి యజమానులు 25 అడుగులు రోడ్డు కోసం వదలగా అందులో 3 అడుగుల స్థలం కబ్జాకు గురైందన్నారు. దీంతో రోడ్డు కుచించుకొనిపోయి సదరు రోడ్డు గుండా రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. వెంటనే కబ్జాకు గురైన స్థలం పరిరక్షణకు చర్యలు చేపట్టాలని కోరారు.

## ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శిగా ఎస్.ఎం.హరూన్ రషీద్

**-శింగనమలలో జరిగిన ప్లీనరీలో ఎన్నిక**



జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.ఎం.హరూన్ రషీద్

ఉరవకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త

స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (ఎస్ఎఫ్ఐ) అనంతపురం జిల్లా సహాయ కార్యదర్శిగా ఎస్.ఎం.హరూన్ రషీద్ ఎన్నికయ్యారు. ఈనెల 4,5 తేదీల్లో శింగనమలలో జరిగిన ఎస్ఎఫ్ఐ ప్లీనరీలో ఆయన్ను జిల్లా కార్యదర్శిగా, రాజేష్‌ను జిల్లా కమిటీ సభ్యుడిగా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఎం.హరూన్ రషీద్ మాట్లాడుతూ విద్యార్థి సమస్యల పరిష్కారానికి రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామన్నారు. తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తానని పేర్కొన్నారు.

## 12న నులిపురుగుల నివారణ దినోత్సవం

**-రాకెట్ల పీహెచ్‌సీలో వాల్ పోస్టర్ల విడుదల**

ఉరవకొండ, ఆగస్టు 5 ప్రభాతవార్త



వాల్ పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

ఈనెల 12వ తేదీన జరిగే నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని రాకెట్ల పీహెచ్‌సీ వైద్యాధికారిణి డాక్టర్ పావని పిలుపునిచ్చారు. మండల పరిధిలోని రాకెట్ల గ్రామంలోని పీహెచ్‌సీ మంగళవారం డాక్టర్ సిబ్బందితో కలిసి నులిపురుగుల నివారణ దినోత్సవం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పావని మాట్లాడుతూ 12న అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులకు నులి పురుగుల నివారణకు అల్బెండజోల్ మాత్రలు వేయడం జరుగుతుందని ప్రతి ఒక్కరూ తప్పక వేయించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో నాగరంగయ్య, సూపర్‌వైజర్లు శేఖర్, స్వర్ణలత, ఏఎన్ఎంలు, సీహెచ్‌వోలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ పట్ల అవగాహన సదస్సు

గుత్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త

గుత్తి పట్టణ పురపాలక సంఘం డ్రాఫ్ట్ మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు మంగళవారం స్థానిక కార్యాలయంలో అహుడా అధికారులు ఇసాక్, హరీష్‌చౌదరి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాస్టర్ ప్లాన్ సమాచారాన్ని అన్ని సచివాలయాల్లో పొందుపరచాల్సి వుంటుందన్నారు. కమీషనర్ జబ్బార్‌మియా మాట్లాడుతూ ఈ నెల 25 వరకు సంబంధిత వార్డు ప్రజలు తమ సలహాలు సూచనలు ప్లానింగ్ సెక్రటరీ ద్వారా అందించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రాంబాబు, పట్టణ ప్రణాళిక అధికారి మారుతిప్రసాద్, ఓబుళపతి, తదితరులు పాల్గొన్నారు.



అధికారులు ప్లాన్‌ను పరిశీలిస్తున్న దృశ్యం

## స్మార్ట్ మీటర్లు రద్దు చేయాలని ధర్నా

గుత్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త



ట్రాన్స్‌కో వద్ద ధర్నా చేస్తున్న దృశ్యం

కార్పోరేట్ సంస్థలకు ఆర్థికంగా లాభాలు చేకూర్చే స్మార్ట్ మీటర్ల ద్వారా ప్రజలపై బలవంతంగా ఆర్థిక భారం మోపరాదని డిమాండ్ చేస్తూ మంగళవారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ట్రాన్స్‌కో విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విద్యుత్ బిల్లు కంటే అదనపు చార్జీలను మోపి ప్రజలపై ఆర్థికంగా భారం మోపుతున్నారని వారు ఆరోపించారు. కరెంట్ బిల్లు 200 వస్తే అదనపు చార్జీలు 500 రూపాయలు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్లను రద్దు చేయాలని, అదనపు చార్జీల పేరిట భారాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తూ వారు అధికారులకు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం కార్యదర్శి నిర్మల, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు రమేష్, డివైఎఫ్ఐ కార్యదర్శి అశోక్, నారాయణస్వామి, మారి భావమ్మ, రెడ్డమ్మ, మున్ని, తదితరులు పాల్గొన్నారు.

## ఫైర్ స్టేషన్ నిర్మాణం కోసం స్థల పరిశీలన

గుత్తి, ఆగస్టు 5 ప్రభాతవార్త



స్థలాన్ని అధికారులు పరిశీలిస్తున్న దృశ్యం

గుత్తి పట్టణంలో నూతనంగా అగ్నిమాపక కేంద్రం కార్యాలయం ఏర్పాటు చేసేందుకు స్థలాన్ని మంగళవారం గుంతకల్ ఆర్డీఓ శ్రీనివాసులు, ఏడి అశ్వర్థ, తహశీల్దార్ పుణ్యవతి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు గుత్తి ఆర్ఎస్ రోడ్డులో రైల్వే కేంద్రీయ విద్యాలయం ఎదురుగా వున్న స్థలాన్ని పరిశీలించారు. అదేవిధంగా విద్యాలయాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు అధికారులు పాల్గొన్నారు.

## చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి ట్రాక్టర్‌తో తరలిన నాయకులు



జెండా ఊపి ప్రారంభిస్తున్న నాయకుల దృశ్యం

అమరాపురం ఆగస్టు 5 ప్రభాతవార్త

అమరాపురం మండలంలోని ప్రతి పల్లె నుండి తెలుగుదేశం, జనసేన బిజెపి కూటమి నాయకులు ప్రత్యేక ట్రాక్టర్ల ద్వారా మండల కేంద్రానికి రావడంతో టిడిపి మండల కన్వీనర్ కృష్ణమూర్తి, సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, మండల ప్రధాన కార్యదర్శినాగరాజు, మాజీ జెడ్పిటిసి నరసింహామూర్తి, మాజీ మండల క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్ లు జెండా ఊపి చంద్రన్న సుఖీభవ కార్యక్రమానికి తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ తెలుగుయువత ఉపాధ్యక్షుడు రఘు, మాజీ ఎంపీపీ రామిరెడ్డి, నిద్ర గట్ట సర్పంచ్ లోకేష్ ,నాగోనపల్లి మంజునాథ్, మాజీ సర్పంచులు చంద్రశేఖర్ గౌడ్, కుమార్ స్వామి, సహకార సంఘం డైరెక్టర్ దాదా పీర్, జనసేన పార్టీ నాయకుడు సహకార సంఘం డైరెక్టర్ డాక్టర్ మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు విరుపాక్ష, చంద్రశేఖర్ గుప్తా, డీలర్ రమేష్, జనసేన శివకుమార్, యూనిట్ ఇంచార్జ్ ప్రభాకర్, టిడిపి నాయకులు తమ్ముడే పల్లి మాజీ ఎంపీటీసీ చంద్రప్ప, పులి కుంట నాగరాజు, డీలర్ జయప్ప, నాగరాజు, శ్రీనివాస్ ఎంపీటీసీ ఓంకార్ స్వామి, ఈరలింగప్ప, తదితర నాయకులు పాల్గొన్నారు. మడకశిరలో స్థానిక ఎమ్మెల్యే టిటిడి బోర్డు మెంబర్ ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి ఆధ్వర్యంలో జరిగిన చంద్రన్న సుఖీభవ కార్యక్రమంలో మండలంలోని కూటమి కుటుంబ సభ్యులు రైతులు ప్రత్యేక ట్రాక్టర్ల ద్వారా తరలి వెళ్లారు. కూటమి నాయకులు కార్యకర్తలు తెల్లచొక్కా మరియు తెల్ల పంచ ఆకుపచ్చ రుమాలు ధరించి వెళ్లడం విశేషం.

## పాత్రికేయుల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లండి.

రొద్దం. ఆగస్టు 5 ప్రభాతవార్త.



డిప్యూటీ తాసిల్దార్ కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేసిన పాత్రికేయులు.

రాష్ట్ర కమిటీ (ఏపీయుడబ్ల్యూజే) పిలుపు మేరకు మంగళవారం రొద్దం పాత్రికేయులు రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాసిల్దార్ చంద్రశేఖర్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా పాత్రికేయులు డిప్యూటీ తాసిల్దార్ కు సమస్యలు విన్నవిస్తూ సమాజానికి మూల స్తంభాలైన పాత్రికేయులు ప్రజా సమస్యలను అధికారులు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వారధిగా నిలిచి పరిష్కరింప చేస్తున్న పాత్రికేయులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని సంవత్సరాలుగా ఇంటి స్థలాల కోసం పోరాటం చేస్తున్న ప్రకటనలతోనే ప్రభుత్వం కాలం గడుపుతోందని ప్రతి పాత్రికేయునికి ఇంటి స్థలాలు గృహ నిర్మాణంతో పాటు నూతన అకటేషన్లు విలేకరులపై దాడులు జరగకుండా కమిటీలు తదితర డిమాండ్లను తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సోమశేఖర్ నాగరాజు నారాయణ యాదవ్ మహబూబాషాలు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష

**ఆరు నెలల నిండే వరకు బిడ్డకు తల్లిపాలే సురక్షితం**

**ఐసిడిఎస్ సూపర్వైజర్ లలిత**

తాడిమర్రి ఆగస్టు 5 (ప్రభాతవార్త)



ర్యాలీ నిర్వహిస్తున్న ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితమ్మ

తల్లిపాలే బిడ్డకు శ్రీరామరక్ష అని బిడ్డకు ఆరు నెలలు నిండే వరకు తల్లిపాలు పట్టిస్తేనే పిల్లలు సురక్షితంగాను ఆరోగ్యంగాను ఎదుగుతారని ఐసిడిఎస్ సూపర్వైజర్ లలితమ్మ సూచించారు. తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి గర్భవతులకు, బాలింతలకు, అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ లలితమ్మ మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా ఆగస్టు 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు మండలంలోని అన్ని అంగన్వాడీ కేంద్రాల్లో తల్లి పాల గురించి అవగాహన కార్యక్రమాలను నిర్వహించడం జరుగు తోందని అన్నారు. బిడ్డకు తల్లిపాలు ఇవ్వడం వల్ల వల్ల రోగనిరోధక శక్తి పెరిగి ఆరోగ్యంగానూ, చురుకుతనంగా పెరుగుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో జయలక్ష్మి, అలివేలమ్మ, నాగలక్ష్మి, హరిత, తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వం జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలి, జర్నలిస్టులు.

మడకశిర టౌన్ ఆగస్టు 5 ప్రభాతవార్త.



డిప్యూటీ తాసిల్దార్‌కు వినతి పత్రం అందజేసిన మడకశిర జర్నలిస్టులు

మడకశిర నియోజక వర్గంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా వివిధ సంస్థలలో పనిచేస్తున్న జర్నలిస్టు లందరికీ కొత్త అక్రిడేషన్ కార్డులతో పాటు, జర్నలిస్టు కాలనీ ఏర్పాటు చేసి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మంగళవారం తాసిల్దార్ కార్యాలయానికి చేరుకొని ఏపీయూడబ్ల్యూజే యూనియన్ జిల్లా అధ్యక్షులు ఆదేశాల మేరకు ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షులు రామాంజనేయులు ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ నరేష్ బాబుకు జర్నలిస్టులు వినతి పత్రాన్ని అందజేశారు. డిప్యూటీ తాసిల్దార్ నరేష్ బాబు మాట్లాడుతూ: జర్నలిస్టుల ఆశయాలను తప్పకుండా పై అధికారులు, జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో మడకశిర నియోజకవర్గ ఏపీయూడబ్ల్యూజే యూనియన్ అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ అర్హులైన పాత్రికేయులకు త్వరితగతిన కొత్త అక్రిడేషన్‌లు మంజూరు చేసి, ఇళ్ల స్థలాలను కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టులు హెల్త్ కార్డుకు దరఖాస్తు చేసుకోవాలంటే అక్రిడేషన్ కావాల్సి వస్తోందని, ప్రభుత్వం వెంటనే స్పందించి, అక్రిడేషన్ లను రెన్యువల్ చేయకుండా కొత్త అక్రిడేషన్ లు వెంటనే ఇవ్వాలని అధ్యక్షులతో పాటు జర్నలిస్టులు డిమాండ్ చేశారు. నియోజకవర్గంలో పని చేస్తున్న జర్నలిస్ట్ లకు జర్నలిస్ట్ కాలని ఏర్పాటు చేయాలని కోరారు. జర్నలిస్టు పిల్లలందరికీ ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలల్లో 50 ఫీజు రాయితీ కల్పించేలా కూటమి ప్రభుత్వం ప్రత్యేక జీ.ఓ ను విడుదల చేయాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఉచిత ప్రమాద బీమా కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యూజే యూనియన్ గౌరవ అధ్యక్షులు విశ్వనాథ్ రెడ్డి,కృష్ణారెడ్డి,హనుమంతు, హనుమంతరాయప్ప, ఉపాధ్యక్షులు డాక్టర్ ఆంజనేయులు, ఇర్ఫాన్, పవన్ కుమార్, లోకేష్,చంద్రశేఖర్ రెడ్డి, గంగాధర్,రామకృష్ణ, హరి ప్రసాద్, నాగరాజు, మంజునాథ్, ఎస్వీఆర్, రామాంజనేయులు,శివప్రసాద్, జర్నలిస్టులు, పాల్గొన్నారు.

## వాట్సాప్ గవర్నెన్స్ మనమిత్రపై అవగాహన ర్యాలీ



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి.

పుట్టపర్తి రూరల్ ఆగస్టు 5 ప్రభాతవార్త :

పుట్టపర్తి మండల పరిధిలోని పెడపల్లి గ్రామంలో విద్యార్థులచే వాట్సాప్ గవర్న నెన్స్ మన మిత్రపై అవగాహన ర్యాలీని మంగళవారం నిర్వహించారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థులచే గ్రామంలో ర్యాలీని నిర్వహించి బస్టాండ్ ఆవరణంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ మనమిత్ర వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రభుత్వం మన చేతుల్లో ఉంటుందని, మీ వివరాలను టెస్ట్ రూపంలో గానీ వాయిస్ రూపంలో గానీ పంపవచ్చునని ప్రభుత్వ వాట్సప్ నెంబర్ 9552300009 ఈ నెంబర్కు హాయ్ అని సందేశం పంపితే, మీకు కావలసిన సేవలను ఎంపిక చేసుకోవచ్చని తెలిపారు. ఎలక్ట్రిసిటీ బిల్లు, దానికి అనుసంధానమైన ఫోన్ నెంబరు, తదితర వివరాలతో పాటు అన్ని తెలుసుకుని , మీరు లబ్ధి కోరే ప్రభుత్వ పథకాలు ఫలితం తెలుసుకోవచ్చని తెలిపారు . ఈ కార్యక్రమంలో సచివాలయ, సెక్రటరీ సురేష్, డిజిటల్ అసిస్టెంట్, సిబ్బంది. పేడపల్లి ఉన్నత పాఠశాల విద్యార్థులు అధ్యాపకులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలకు శాశ్వత పరిష్కారానికి "మీ సమస్య మా బాధ్యత"

**టిడిపి మండల కన్వీనర్ కూచి రామ్మోహన్**

తాడిమర్రి ఆగస్టు 5 (ప్రభాతవార్త)

ధర్మవరం నియోజక వర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ ఆదేశాలతో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న "మీ సమస్య మా బాధ్యత" కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కూచిరామ్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం మండల పరిధిలోని మర్రి మేకలపల్లి, ఆత్మకూరు గ్రామాలలో ధర్మవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముసుగు శ్రీనివాసులు, పథకమూరు జనార్దన్ నాయుడుల అధ్యక్షతన "మీ సమస్య మా బాధ్యత" కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈ కార్యక్రమంలో ప్రజల నుండి సమస్యలకు సంబంధించి దరఖాస్తులను స్వీకరించి వారికి రసీదులు అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ ప్రజల వద్దకే నేరుగావెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందుకు వీలుగా "మీ సమస్య, మా బాధ్యత" కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్లు కోడిదల సాయి, కొడిదల రాజశేఖర్. సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు గోనుగుంట్ల భూషణ్, వడ్డీ శ్రీనివాసరెడ్డి, తెలుగు యువత అధ్యక్షులు ఎర్రమల భాస్కర్ గౌడ్ అల్లే పక్కిరా రెడ్డి, కేపీ రంగయ్య, సుధాకర్ నాయుడు తో పాటు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈనెల 8 వ తేదీ లోపు రాష్ట్రస్థాయి అవార్డులు కొరకు దరఖాస్తుల ఆహ్వానం

కొత్తచెరువు ఆగస్టు 5 ప్రభాతవార్త.

శ్రీ సత్యసాయి జిల్లా లో నీ అన్ని ప్రభుత్వ యాజమాన్య పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు లు కొరకు దరఖాస్తు చేసుకోవాలని డీఈవో జి కృష్ణప్ప ఓ ప్రకటనలో తెలిపారు ఉపాధ్యాయులు పది సంవత్సరాలు అనుభవం కలిగి ఉండాలి ప్రైవేట్ తప్ప అన్ని మేనేజ్మెంట్ టీచర్స్ అప్లై చేసుకోవలెను స్టేట్ అవార్డ్ కోసం టీచర్స్ ని మూడు విధాలుగా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు.

## గొట్లూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం.

ధర్మవరం రూరల్ ఆగస్టు 5 ప్రభాతవార్త

మండల పరిధిలోని గొట్లూరు గ్రామం నందు సహాయ వ్యవసాయ సంచాలకులు ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ముస్తఫా తెలియజేశారు . ఈ కార్యక్రమంలో రైతులు వేరుశనగ కంది పంటలలో తీసుకోవాల్సిన యాజమాన్య పద్ధతులు జాగ్రత్తలు వేరుశనగ పూత దశలో ఎకరాకు నాలుగు కిలోలు జిప్సం వేసుకోవాల్సిందిగా రైతు సోదరులకు వివరించడం జరిగింది. సాగు చేసిన పంటను రైతులందరూ తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ముస్తఫా, విస్తరణాధికారి అశ్విని, బిటిఎం ప్రతిభ,వహా ఆశాజ్యోతి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ ఆజాద్ బాబు, రైతులు పాల్గొన్నారు.



వేరుశనగ పంట ను పరిశీలిస్తున్న వ్యవసాయ వ్యవసాయ అధికారులు

